
# ఒక ప్రాంతానికి చెందిన సంఘాలు మరియు సహవాసాలు పరస్పరం సహకరించుకోవాలి

పిల్లలకు బోధించేవారు I1b పాఠం చదివి అధ్యయనం చేయాలి.

యెరుషలేం గోడలను తిరిగి కట్టడానికి ఇశ్రాయేలు గోత్రాలను నెహెమ్యా ఒక పద్ధతి ప్రకారంగా నడిపించాడు. ప్రతి గోత్రానికి ఒక ప్రాంతం యొక్క బాధ్యతను అప్పగించాడు. మొదట అతడు పాడైన కట్టడమంతా చూసి దాని మరమ్మత్తుకు ప్రణాళిక తయారుచేశాడు. తర్వాత ఆయుధాలు ధరించిన వారికి సంరక్షణ బాధ్యత అప్పగించాడు.



**1. దేవుని వాక్యం మరియు ప్రార్థనతో మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకొండి.**

"ప్రియమైన దేవా, మా ప్రాంతంలోని సంఘాలు కలిసి పనిచేయడానికి ఈ అధ్యయనం ప్రేరేపించేలా దయచేసి సహాయం చేయి".

యెరూషలేం పట్టణానికి ఏం జరిగిందో, ఎందుకు జరిగిందో 2 దినవృత్తాంతములు 36:15–23లో కనుగొనండి.

సుమారుగా 70 సంవత్సరాల తర్వాత బబులోనులో చెరలోనున్న పర్షియా రాజైన కోరెషు సహాయంతో తిరిగి తమ మాతృదేశానికి వెళ్ళనారంభించారు. యెరూషలేం గోడలను తిరిగి కట్టడానికి నెహెమ్యా 6 దశలుగా చర్యలు తీసుకొన్నాడు.

**1 దశ :** అసలు అవసరమేమిటో మరియు లక్ష్యమేమిటో నిర్ధారించాడు. యెరూషలేంలో వచ్చిన కష్టాలను నెహెమ్యా ఎలా ఎదుర్కొన్నాడో నెహెమ్యా మొదటి అధ్యాయంలో చూడండి.

- ప్రశ్నలగడం ద్వారా యెరూషలేంలో జరిగిన వినాశనాన్ని నెహెమ్యా తెలుసుకొన్నాడు. తాను విన్న దానికి అతడేవిధంగా స్పందించాడు? (4వ వచనం చూడండి)
- తన దేశానికి అంత తీవ్రమైన వినాశనాన్ని తెచ్చిన తన ప్రజల పాపాలను నెహెమ్యా దేవుని దగ్గర ఒప్పుకొన్నాడు. అతడెవరెవరి పాపాలను దానిలో చేర్చాడు? (6వ వచనం)

**2 దశ :** యదార్థంగా జరిగిందేమిటో తెలుసుకోవడానికి కావల్సిన జ్ఞానమిమ్మని ప్రార్థించాడు. ఇశ్రాయేలు ప్రజలకు సహాయం చేయడానికి నెహెమ్యా తన్నుతాను ఎలా సిద్ధపర్చుకొన్నాడో 2వ అధ్యాయంలో చూడండి.

**3 దశ :** బాధ్యతలను స్పష్టంగా కచ్చితంగా తగిన వ్యక్తులకు అప్పజెప్పాడు. తమతమ సామర్థ్యాలకు తగినట్టుగా ప్రతి ఒక్క రూపాల్గొనే విధంగా ఒక గొప్ప కార్యాన్ని నెహెమ్యా ఏ విధంగా నిర్వహించాడో 3వ అధ్యాయంలో చూడండి.

**4 దశ :** వ్యతిరేకతను, అన్యాయాన్ని కచ్చితంగా ఎదుర్కొన్నాడు.

- నెహెమ్యా వ్యతిరేకతను ఎలా ఎదుర్కొన్నాడో 4వ అధ్యాయంలో చూడండి. (అతడు ప్రార్థించాడు. ప్రతి ఒక్కరు కష్టించి పనిచేశారు. ఏ విషయాలలో లోపాలున్నాయో వాటి మీద అతడు దృష్టినుంచాడు. దేవుని యందు నమ్మకముంచి తమ బాధ్యత తాము సరిగ్గా నిర్వర్తించాలని అతడు అందరికీ చెప్పాడు. సంపూర్ణమైన అంకిత భావానికి అతడు మరియు అతనివారు ఉదాహరణగా నిలిచారు)
- ఈ క్రైస్తవ నాయకుడు దేవుని ప్రజలకు ఏ విధంగా న్యాయం చేశాడో 5వ అధ్యాయంలో చూడండి.
- నెహెమ్యా మరియు ప్రజలు ఏ అన్యాయాలను ఆపగలిగారు? (7 మరియు 15 వచనాలు చూడండి)

**5వ దశ :** అబద్ధాలు మరియు విమర్శలకు ఎదురొడ్డి స్థిరంగా నిలబడ్డాడు. తాము ప్రారంభించిన పనిని నెహెమ్యా మరియు అతని సహాయకులు పట్టుదలతో ఓపికగా స్థిరంగా కొనసాగించచడం దేవునికి ఏ విధంగా మహిమకలిగించిందో, 6వ అధ్యాయంలో చూడండి.

- శత్రువులు తనను బలహీనపర్చకుండా తన దృష్టిని దారి మళ్ళించకుండా నెహెమ్యా ఎలా తప్పించుకొన్నాడు? (11–14 వచనాలు చూడండి)
- యెరూషలేం గోడ కూలిపోయి అప్పటికి దాదాపుగా 100 సంవత్సరాలయ్యింది. దేవుని సహాయంతో ఆ గోడ ఎన్ని రోజులలో తిరిగి నిర్మించబడింది? (15వ వచనం)
- ఈ విషయం లేదా ఈ వాస్తవం ఇశ్రాయేలీయుల దేవుని గూర్చి వారి శత్రువులకు ఏమి తెలియజేసింది? (16వ వచనం)

**6వ దశ :** పని పూర్తయిన తర్వాత దేవునికి మహిమ చెల్లించాడు. దేవుడు తన ప్రజల మీద కుమ్మరించిన ఆశీర్వాదాలేమిటో నెహెమ్యా 8:2–12 మరియు 9:1–5లో చూడండి.

**2. మీ తోటిపనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలు తయారు చేసుకొండి.**

ప్రస్తుతావసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

- ఇతర ప్రాంతాలలోని సంఘాల మరియు సమాజాల అవసరతలేమిటో తెలుసుకోవడానికి ప్రశ్నలడగండి.
- ఇతర సంఘాల నాయకులను కలుసుకొండి కలిసి పని చేయగల కార్యక్రమాలకు ప్రణాళిక తయారు చేసుకొని అవసరమున్న ప్రాంతాలకు సహాయాన్నందించండి.
- దేవుని కొరకు ఒక గొప్ప కార్యాన్ని సాధించడానికి నెహెమ్యా చేపట్టిన వివిధ దశలను ఆచరించండి.

**3. మీ తోటి పనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించుకొండి.**

సందర్భానికి తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఆరాధన సమయంలో **ప్రార్థించండి** దేవుని ఎదుట పాపాలు ఒప్పుకొండి. ఇతరుల అవసరాలను మీ దృష్టికి తెమ్మని దేవున్ని అడగండి. వివిధ సంఘాలకు చెందిన క్రైస్తవులు కలిసి పని చేయడం ద్వారా దేవున్ని సేవించగలుగునట్లు క్రైస్తవులందరిని ఐక్యపర్చమని దేవున్ని అడగండి.

తమ సంఘాలకు చెందని వారి అవసరతలను తీర్చి వారికి సహాయపడడంలో కలిసి పనిచేసిన క్రైస్తవులనుబట్టి దేవున్ని **స్తుతించండి.** గత వారంలో జరిగిన సేవ యొక్క నివేదికలు మరియు విశ్వాసుల అనుభవాలను బట్టి సాక్ష్యాలు ఇవ్వమని కోరండి.

నెహెమ్యా కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా **ప్రదర్శించండి.** ఈ అధ్యయనాన్ని అవసరమైతే కొన్ని వారాల పాటు కొనసాగించవచ్చు.

నెహెమ్యా గ్రంథంలోని 1, 2 అధ్యాయాలను సమీక్షించడానికి ఒకరిని సిద్ధం చేయండి. మొదట అందరినీ జాగ్రత్తగా వినమని చెప్పండి. ఆ తర్వాత తన ప్రజల అవసరాలను తెలుసుకోవడానికి మరియు తన ముందున్న కార్యాన్ని నెరవేర్చడానికై తన్నుతాను సిద్ధపర్చుకోవడానికి నెహెమ్యా ఎన్ని దశలలో పనిచేశాడో తెలుసుకోమని చెప్పండి. కథ చెప్పిన తర్వాత ఏం నేర్చుకొన్నారో చెప్పమని విశ్వాసులను అడగండి. (పాఠం మొదటి భాగంలో జవాబులియ్యబడ్డాయి).



తన కెదురైన వ్యతిరేకతను నెహెమ్యా ఎలా ఎదుర్కొన్నాడో అభినయించి చూపండి.

**నెహెమ్యా :** మన పట్టణం యొక్క గోడలు తిరిగి కట్టుకోవడానికి దేవుడు సహాయం చేస్తాడు.

**సన్బల్లటు :** నెహెమ్యా వెనుక నక్కి నక్కి వస్తూ "ఆపు! ఈ పని ఆపేయి.

ఇది చాలా పెద్దపని నీవల్లకాదు" అనాలి.

**నెహెమ్యా :** దేవుడే ఈ పనిని నాకు అప్పగించాడు. నీవిక్కడ నుండి వెళ్ళిపో!

**సన్బల్లటు :** నీవీపనిలో ఎన్నటికీ విజయం సాధించలేవు. మాతోపాటు రా!

ఒక ప్రాముఖ్యమైన సమావేశం జరగనుంది. దానిలో నీవుండడం అవసరం.

**నెహెమ్యా :** మేమొక గొప్ప కార్యం చేపట్టాం. నేను మధ్యలో ఆపను. నేను సమావేశాలకు వెళ్ళడంవల్ల పనెందుకు మధ్యలో ఆగిపోవాలి?

**సన్బల్లటు :** నీవనవసరంగా చాలా శ్రమ తీసుకొంటున్నావ్?

**నెహెమ్యా :** దేవుడే మమ్మల్ని కాపాడుతాడు.

పిల్లలు తాము సిద్ధపర్చిన కవితలు, నాటిక మరియు ప్రశ్నలు మొదలైన అంశాలను పెద్దల ముందు ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి నెహెమ్యా 2:1–5 చదవండి. నెహెమ్యా రాజుకు గిన్నె అందించాడు. కాని మనం ప్రభువు బల్లను సమీపించినప్పుడు మన రాజైన యేసు తానే మనకు గిన్నె నందిస్తాడని వివరించండి. ఆయన రక్తం మనకు పాపక్షమాపణనిచ్చి మన రాజైన దేవునితో మనకు సత్సంబంధం ఏర్పరస్తుందని వివరించాలి.

వారమంతా చేపట్టవల్సిన కార్యక్రమాలను ప్రకటించండి. ప్రార్థించడానికి మరియు ఎటువంటి సవాలు ఎదురైనా అందరు కలిసి దేవున్ని సేవించునట్లు ప్రజలను పురికొల్పి ముందుకు నడిపించడానికి ప్రాధాన్యత నివ్వండి.

**కంఠత వాక్యం :** 2 దినావృత్తాంతములు 7:14

ఇద్దరు ముగ్గురు కూడి ప్రార్థించండి. సమాజంలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టవల్సిన కార్యక్రమాలలో ఇతర సంఘాలతో కలిసి పని చేయడానికి ప్రణాళికలు రూపొందించుకొండి ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net